**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ :30.12.2021.**

# <u>నూతన సంవత్సర వేడుకలకు మార్గదర్శకాలు</u>

***కోవిడ్ మూడవ దశ ఓమిక్రాన్ వ్యాప్తి దృష్టిలో ఉంచుకుని ప్రశాంత వాతావరణంలో ఇళ్ళ వద్దనే జరుపుకోవాలని కోరడమైనది***

- ★ **నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండండి**
- ★ **వైరస్ బారిన పడకుండా తమను తాము కాపాడుకోండి.**
- ★ **వేడుకలు – ఆమోదయోగ్యంగా – ఆహ్లాదకరంగా – ఆరోగ్యంగా – హానిరహితంగా ఉండాలి.**

విజయవాడ నగర ప్రజలకు, పోలీసు సిబ్బంది మరియు అధికారులకు **విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి** 2022వ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకునే వేడుకలకు కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసిన తర్వాత, ఆ వైరస్ యొక్క మరోక బలమైన రూపము ఓమిక్రాన్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా కోవిడ్ ఆంక్షలు తప్పనిసరిగా పాటించాలి. ఓమిక్రాన్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి నూతన సంవత్సర ఆనంద సంబరాల వేళ ఆంక్షలు తప్పనిసరి, కావున ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సహకరిస్తూ, పోలీసు కఠిన చర్యలు నుంచి దూరంగా ఉండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు విజయవాడ నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

***<u>నగర ప్రజలకు సూచనలు:</u>***

- ⇨ అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున భహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం.

- ⇨ క్లబ్బులు, రెస్టారెంట్‌లలో వేడుకలు నిర్వహించుకొనుటకు ముందస్తు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి. నిర్వాహకులు సామాజిక దూరం మరియు ఇతర కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, సీటింగ్ కెపాసిటీలో 60 శాతం వరకు మాత్రమే అనుమతించేటట్లు నిబంధనలు పాటించాలి.

- ⇨ ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్ధాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు.

- ⇨ మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును

- ⇨ ప్రధాన రహదారులైన బందరు రోడ్, ఏలూరు రోడ్, బి.ఆర్.టి.ఎస్. రోడ్‌లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. అదేవిదంగా బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్, కనకదుర్గ ఫ్లై ఓవర్ మరియు పి.సి.ఆర్. ఫ్లై ఓవర్‌లపై ట్రాఫిక్ అనుమతిచబడదు.

***(మిగతాది తరువాత పేజీలో...)***

- ➪ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.

- ➪ డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదు.

- ➪ జనవరి 1వ తేదీన నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకునేటప్పుడు మాస్కులు, శానిటైజర్‌లు వాడుతూ నిబంధనలు పాటించాలి.

- ➪ కొత్త వేరియంట్ 'ఓమిక్రాన్' వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆంక్షలు తప్పనిసరి.

- ➪ హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.

- ➪ డిసెంబర్ 31వ తేదీన రాత్రి నగరంలో గస్తీ ముమ్మరంగా ఉంటుంది.

- ➪ **ప్రత్యేక హెచ్చరిక:-** మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.

- ➪ ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.

- ➪ అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది, అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.

- ➪ మహిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోబడును.

- ➪ తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం ఉంది.

--x--